విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మొవ్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఉద్యోగాలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ వీఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ&పీజీ కళాశాలలో ఆఖరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి శుక్రవారం విలేకరులకు తెలిపారు. విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహించారని ఆమె వెల్లడించారు. దీనికి ఈ కాలేజీ నుంచి 26 మంది హాజరవగా, ఇద్దరు అవకాశాన్ని దక్కించుకున్నారని వివరించారు. బికాం మూడో సంవత్సరం (సీఏ) విద్యార్థి పి. రాకేష్‌కు హెట్రోలో జూనియర్ కెమిస్ట్‌గా ఎంపికైనాడని ఇతనికి సంవత్సరానికి రూ.2.70 లక్షలు జీతంగా ప్రకటించారని, అలాగే బికాం మూడో సంవత్సరం (సీఏ) విద్యార్థిని బి. ఝాన్సీ రాణికి అపెక్స్ అడ్వాన్సుడ్ జియోస్పేటిల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో జూనియర్ ఆటో సీఏడీ ఇంజనీరుగా ఎంపికైందని, ఆమెకు ఏడాదికి రూ.1.80 లక్షలు జీతంగా అందజేస్తారని పేర్కొంటూ ఇంటర్వ్యూలకి ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

కొఠారి సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గుడివాడ: రాష్ట్ర హమాలీస్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) మాజీ ప్రధాన కార్యదర్శి కొఠారి నరసింహారావు 23వర్ధంతి గుడివాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణముఠా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దుంపల నరసింహారావు, పద్మారావు, శ్రీను, జని, అనిల్, రాంబాబు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో త్రివేణి విద్యార్థికి మొదటి బహుమతి

విశాలాంధ్ర-గుడివాడ: ఇటీవల ఎన్‌టీఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన గుడివాడ స్కూల్స్ అసోసియేషన్ ఓపెన్ టోర్నమెంట్‌లోని చెస్ పోటీలలో గుడివాడ త్రివేణి విద్యార్థి కొన్నె మోక్షజ్ఞ ప్రథమ బహుమతి సాధించడం అభినందనీయమని పాఠశాల డైరెక్టర్ ఎస్.శివశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పాటిమీద గల త్రివేణి పబ్లిక్ స్కూల్ మెక్షజ్ఞను పాఠశాల యాజమన్యం ఘనంగా సత్కరించారు.

శేరివేల్పూర్ సర్పంచ్‌కు సత్కారం

విశాలాంధ్ర-గుడివాడ: భారత ప్రభుత్వంచే హర్ ఘర్ జల్ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలుపరచినందుకు ఆంధ్రప్రదేశ్ తరపున ఎంపికైన శేరివేల్పూర్ సర్పంచ్ మేడేపల్లి ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శేరివేల్పూరు గ్రామ సర్పంచ్ మేడేపల్లి ప్రభాకరరావుని ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్‌పిటిసి గోళ్ళ రామకృష్ణ, ఎంపిడివో వెంకటరమణ ఘనంగా సత్కరించారు. మండలంలో జల్ జీవన్ మిషన్ మిషన్ విజయవంతంగా నడిపిస్తూ కృష్ణాజిల్లా నుండి ఎంపిక అయిన ఒకే ఒక గ్రామంగా శేరివేల్పూరుని నిలిపినందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ అట్లూరి వెంకటేశ్వరరావును, ఉత్తమ ప్రతిభ అవార్డులను అందుకున్న ఇఓపిఆర్‌డి డి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.ఆనుల, ఎంజిఎన్ఇజిఎస్ ఇసి ఆర్.జి.రామకృష్ణలను ఘనంగ సత్కరించారు. వైసిపి రూరల్ మండలఅధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, పార్టీ నాయకులు గద్దె రాము, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

ఉచిత హెల్మెట్ల పంపిణీ

విశాలాంధ్ర-కుత్తివెన్ను: రోడ్లపై మోటార్ సైకిల్ పై వెళ్లే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ప్రయాణంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ ఏ గణేష్ కుమార్ సూచించారు. స్థానిక ఎంపీపీ కూనసాని సాని గరుడ ప్రసాద్ పెద్ద కుమారుడు వంశీకృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన విషయం తెలిసింది. శుక్రవారం వంశీకృష్ణ పుట్టినరోజు కావడంతో ఆయన పేరుపై ఎంపీపీ మరో తనయుడు రవికిరణ్ వాహన చోదకులకు ఉచితంగా హెల్మెట్ల పంపిణీ చేశారు. అనంతరం పోలీసులు, పాత్రికేయులు, స్థానికులు హెల్మెట్లు ధరించి 216 జాతీయ రహదారిపై సీతనపల్లి నుండి సంఘమూడి వరకు ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్లు ధరించడం కారణంగా ప్రయాణంలో జరిగే లాభాల గురించి ఎస్సై స్థానికులకు వివరించారు. కూనసాని సుగుణ కుమార్, గోపిశెట్టి వీరస్వామి, గుగ్గిళ్ళ జయరాజు, కన్నబాబు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువగళం విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం: ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 19 నుంచి 22వరకు వరకు జరుగుతుందని టీడీపీ గన్నవరం అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు తెలిపారు. 22న గన్నవరంలో జరిగే బహిరంగ సభను పార్టీ శ్రేణులందరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కంప్యూటర్ బహూకరణ

విశాలాంధ్ర-గన్నవరం: దావాజిగుడెంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆగస్ట్ 15న 2000-2001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థులు పాఠశాలకు ఒక కంప్యూటర్ బహుకరించారు. పాఠశాల హెచ్ఎం రజని కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మొక్కల పెంపకం

విశాలాంధ్ర-మచిలీపట్నం: కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు నా మట్టి-నా దేశం కార్యక్రమాన్ని ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఎన్‌సీసీ విద్యార్థులు మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రం చేశారు. విశ్వవిద్యాలయ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డా॥ డి. రామశేఖర్ రెడ్డి విద్యార్థుల చేత పంచప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఇది ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో చివరి కార్యక్రమంగా పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి బహిరంగ సభ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి: భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే 'రాష్ట్రాన్ని కాపాడండి.. దేశాన్ని రక్షించండి' అంటూ నిర్వహిస్తున్న బస్సు యాత్ర సందర్భంగా కృష్ణాజిల్లాలోని చల్లపల్లిలో ఈనెల 25న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పామర్రు నియోజకవర్గ సిపిఐ సమితి కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కోసూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను సిపిఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.వి అప్పారావు ఇంటి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిర్వహిస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ సంఘటితమై మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నియోజకవర్గ ఆహ్వాన సంఘసభ్యులు కోదాటి నారాయణరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.వి అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శులు బోరుకాటి నరసింహారాజు (కోసూరు), కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), సభ్యులు దళపతిరావు హనుమంత రాజు, సానుభూతిపరులు దగాని సంజీవరావు, పునుకొల్లు జగన్మోహన రావు,కోడూరు రామమోహన రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డుకు చిన్నా ఎంపిక

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖుడు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, మహాత్మా గాంధీ సేవ పురస్కార జాతీయ అవార్డు గ్రహీత, జీవిత సాఫల్య పురస్కార జాతీయ అవార్డు గ్రహీత, డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) డా. బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికైనారు డా. కొల్లూరి. దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ వారు నిర్వహిస్తున్న దర్శకరత్న దాసరి ఆత్మీయ పురస్కారాలు (దాసరి అవార్డులు) ద్వారా ఈనెల 20న ఆదివారం విశాఖపట్నం పౌర గ్రంథాలయము నందు జరుగునున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవారత్న అవార్డును అందుకోనున్నారు.

పైరును తలపిస్తున్న గుర్రపుడెక్క

మంటాడ-లంకపల్లి రహదారిలో రెడ్డిపాలెం వద్ద పచ్చని పైరు లాగా కనపడేది అక్కమ్మ చెరువులోని గుర్రపు డెక్క రోడ్డుపై వెళ్ళే వారికి మురుగు వాసన వస్తుందోని కాలుష్యానికి నిలయంగా మారిందని వాపోతున్నారు. ఈ చెరువు మంటాడ పంచాయతీకి చెందినది. పుల్లేరు నుంచి వచ్చి చేరిన గుర్రపు డెక్క అల్లుకుని అందంగానే కనపడినా.. చెరువులోని విషపు పురుగులు దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. రహదారికి రెండువైపులా చెత్త వేయడంతో చిన్నపాటి వాన పడినా రోడ్డుపై వాహనాలు జారిపోవడం, చెరువులోని నీరు ఎగతన్ని రెడ్డిపాలెం, ఇందిరమ్మ కాలనీల రోడ్లు కోతకు గురవుతున్నా పంచాయతీ వారు పట్టించుకోవడం లేదని రెడ్డిపాలెం ప్రజలు చెబుతున్నారు. ప్రస్తుతం వానాకాలం వల్ల దోమలు బాధ ఎక్కువని డెంగీ, మలేరియా వంటివి రాక ముందే పంచాయతీ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

-పమిడిముక్కల-విశాలాంధ్ర

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-గుడివాడ: పాత్రికేయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసేది ఒక్క ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) అని సీనియర్ పాత్రికేయులు కోమరవోలు లక్ష్మణరావు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే 67వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గుడివాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజోతి విలేకరి కోమరవోలు లక్ష్మణరావును పెద్దకాలువ సెంటర్‌లోని అయన స్వగృహంలో శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. తొలుత యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. గుడివాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గూడపాటి రాజు మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలను ఎదుర్కొంటూ నిరంతరం ప్రజాసమస్యలను వెలికితీసి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళటమే కాకుండా ప్రజాచైతన్యాన్ని కల్పించటంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. సన్మాన గ్రహీత లక్ష్మణరావు మాట్లాడుతూ పాత్రికేయులందరూ ఐక్యమత్యంతో ప్రజాసమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పాత శ్యామ్, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చాట్రగడ్డ విజయ్‌ప్రసాద్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి యమ్.డి.జబీవుల్లా, యూనియన్ సభ్యులు ఓలేటి రాజేష్, గూడపాటి గోపాలకృష్ణ, కనపర్తి సురేష్‌బాబు, ఎం.ఎం ముఖర్జీ, దారం ఉపేంద్ర, జోసఫ్ తంబి, కుమార్, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్లు అకుంఠిత దీక్షతో పనిచేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి తోపాటుప్రజలకు చేరువ చేయడంలో సచివాలయ కన్వీనర్లు చిత్తశుద్ధితో సైనికుల్లా పనిచేసి ప్రభుత్వానికి బాసటగా నిలవాలనిపామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ స్పష్టం చేశారు చేశారు. కూచిపూడి లోని మొవ్వ రోడ్డులో గలఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయిలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సీఎం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మందికి సచివాలయం ఉద్యోగాలు కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. గ్రామాల్లో ఎటువంటి కుల మత వర్గ విభేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా హృదయాల్లో ముఖ్యమంత్రి సుస్థిర స్థానం పొందారన్నారు. ఇటీవల వాలంటీర్ వ్యవస్థ పై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చేస్తున్న అబాండాలపై దృష్టి సారించి క్రమశిక్షణతో మెలిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు. పామర్రు నియోజకవర్గ పరిశీలకులు సోంబాబు మాట్లాడుతూ కన్వీనర్లకు అప్పగించిన బాధ్యత నిబద్ధతతో నెరవేర్చి తిరిగి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. వారందరికీ వచ్చే ఏడాది జరిగే ఎన్నికలఅనంతరం సముచితం స్థానం ముఖ్యమంత్రి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మొవ్వ, పమిడిముక్కల, తోట్లవల్లూరు, పెదపారుపూడి, పామర్రుమండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

20న మచిలీపట్నంలో గద్దర్ సంస్మరణ సభ

విశాలాంధ్ర-మచిలీపట్నం: పీడత ప్రజల గొంతుక ప్రజాయుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ ఈనెల 20న మచిలీపట్నంలో జరుగుతుందని దళిత జేఏసీ నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక గాడెల్లి కళ్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత జేఏసీ నాయకులు మాట్లాడుతూ తొలుత కరపత్ర ఆవిష్కరణ చేసిన నాయకులు జిల్లా స్థాయిలో గద్దర్ సంస్కరణ సభ మచిలీపట్నంలో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పీడిత, తాడిత ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసి అమరుడైన గద్దర్ కు నివాళులర్పించడం కనీస కర్తవ్యంగా భావించి దళిత జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దళిత జేఏసీ అధ్యక్షులు జక్కుల ఆనందబాబు, గాడెల్లి డేవిడ్ శామ్యూల్, బందెల థామస్ నోబుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడమంచిలి చంద్రశేఖర్ ,జనసేన పార్టీ నాయకులు వంపుగడల చౌదరి, గంద్రపు సీనయ్య మాస్టారు, చుక్కా రవి, మద్దెల పాండురంగారావు, అరిగెల సురేష్, చింతకుంట ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

95శాతం పూర్తయిన ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర-మచిలీపట్నం: జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాలు ఇంటింటి పరిశీలన కార్యక్రమం 95.6% పూర్తయిందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వెలగపూడి సచివాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల్లో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతి వివరించారు. జిల్లాలో 7,02,652 గృహాలు, 14,68,174 మంది ఓటర్లు ఉన్నారన్నారు. గత నెల 21 నుండి ఓటర్ల జాబితాల ఇంటింటి పరిశీలన కార్యక్రమం చేపట్టామని, మరో రెండు రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 95.6% పూర్తయింది అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఇంకా ఓ టర్లుగా నమోదు కాని వారు 10,300 మంది ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఓటర్ల జాబితాల ఇంటింటి పరిశీలన కార్యక్రమం స్వయంగా పరిశీలించామని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఖచ్చితమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయుటకు కృషి చేస్తున్నామన్నారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది వీసీ లో పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో 17 వాటర్ ట్యాంకర్ల అందజేత

విశాలాంధ్ర-నందిగామ: పట్టణంలో నూతన వాటర్ ట్యాంకర్లను మొండి తోక జగన్ మోహన్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఎంపీ నిధులు రూ.42.50 లక్షల వ్యయంతో నియోజకవర్గానికి 17 నూతన వాటర్ ట్యాంకర్లను ఎంపీ కేశినేని నాని అందజేశారు. నందిగామ నియోజకవర్గానికి నిధులు కేటాయిస్తూ.. ప్రజలకు మేలు చేసేందుకు, అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ కేశినేని నానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జగన్మోహనరావు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని జగన్మోహనరావు కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రూ.23.40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీలు

విశాలాంధ్ర-కంచికచర్ల: గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. కంచికచర్ల పట్టణంలోని పాత శివాల యం ఏరియాలో సుమారు రూ.23.40 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు శుక్రవారం ప్రారంభించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పాత శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ వేల్పుల సునీత ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు ఎంపిపి షేక్ మలక్ బషీర్, ఎంపిటిసి సభ్యురాలు బండారుపల్లి నాగ పుష్పలీల, ఎంపిటిసి సభ్యులు నన్నపనేని నరశింహారావు, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపిడిఓ బాలశంకర్, కార్యదర్శి ఖదీర్, మీర్జా వలి, ఇల్లా సుబ్బారావు, నాగులు మీరా, 6వ వార్డు ఇన్ చార్జి దేవరకొండ గురవయ్య, ఉప్పు స్వామి, నారిశెట్టి శ్రీను,జల్లా హనుమంతు, మేకల బాబు, తంగిరాల సుజిని, కీర్తి రాజు, వేముల గోపి, రెడ్డి, సుబ్రహ్మణ్య,బొమ్మి పూర్ణయ్య, యర్రంశెట్టి బాలయ్య, మార్తా శ్రీనివాసరావు, బుడ్డి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను సందర్శించిన డీసీపీ

విశాలాంధ్ర-వీరులపాడు: జమ్మవరం, దాచవరం గ్రామాల్లోని వార్డు, సర్పంచ్ ఉప ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామాల్లో డీసీపీ అజిత వేజెండ్ల శుక్రవారం సందర్శించారు. ఆయా గ్రామాలలో శాంతి భద్రతలను పర్యవేక్షించారు. 19న నిర్వహించే ఉప ఎన్నికలకు తీసుకో వాల్సిన జాగ్రత్తలు తమ సిబ్బందికి తెలియజేశారు. అనంతరం పోలింగ్ బూత్‌లను సంద ర్శించి గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సూచనలు చేశారు.

స్వయం సహాయక సంఘాలకు గొర్రెల పంపిణీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రాయితీపై గొర్రె పిల్లలను పంపిణీ చేసింది. వీటిని వెలుగు ఎంపీడీవో ఎస్.వెంకటరమణ మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు స్వయంగా ఆర్థిక స్వావలంభన సాధించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. గొర్రెల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు వెలుగు ఏపీఎం జమలయ్య, సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణంతో పాటుగా నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొన్నారు. జగ్గయ్యపేటలో జరుగుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఇప్పటికే పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.

మహేశ్వరపురంలో మహిళా మహాశక్తి

విశాలాంధ్ర-పెదపారుపూడి: టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోను మహిళా మహాశక్తి ద్వారా మహిళలకు వివరించడానికి మండలంలోని మహేశ్వర పురం గ్రామంలో నియోజకవర్గ మహిళా కమిటీ ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలసాని దివ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ1,500లు, తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ15,000, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం, ఆంధ్రప్రదేశ్లోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నేలకు రూ.3000లు, అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తామన్నారు. చలసాని దివ్య, కాకాని సుధారాణి, చాట్ల పున్నమ్మ, ఈడుపుగంటి లక్ష్మి శ్రీ, జువ్వనపూడి సరోజిని, జుజ్జువరపు పద్మజ, పాతూరి సంపూర్ణ, పాతూరి సరోజినీ, పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ విభాగం నాయకుడు కలపాల కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరంకి శ్రీనివాస్, నాయకులు చందులూరి విజయశంకర్, జన్యావుల రాజగోపాల్, చందులూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ(కృష్ణలంక): ఏపీస్టడీ సర్కిల్స్‌లో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లను apstdc.apcfss వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని ఆయా పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ స్టడీ సర్కిల్స్‌లో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ప్రవేశ పరీక్షను ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు నగరంలోని కేబీఎన్, పీబీ.సిద్ధార్థ డిగ్రీ కళాశాల, శ్రీ దుర్గామల్లేశ్వరి సిద్ధార్థ, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాల, ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని తప్పనిసరిగా అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

పొలం దస్తావేజులు పోయినవి

కృష్ణాజిల్లా, బంటుమిల్లి మండలం, కొర్లపాడు గ్రామ నివాసి **"తోట వెంకట బసవ నాంచారయ్య (తండ్రి) సుబ్బారావు"**కు చెందిన పొలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి.ఆముదలపల్లి గ్రామంలో ఉన్న పొలానికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు బంటుమిల్లి బ్యాంకు దగ్గరకు తీసుకువెళ్లేందుకు వాటిని కవర్ లో పెట్టుకుని ద్విచక్రవాహనంలో కొర్లపాడు గ్రామంలోని తన నివాసం వద్దనుండి **ది.16-8-2023**న బంటుమిల్లి బయలుదేరగా రహదారిలో ఎక్కడో జారి పడిపోయినవి. దస్తావేజు నెం: **673 / 1982** ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియపరచవలసిందిగా కోరుకుంటూ..

తోట వెంకట బసవ నాంచారయ్య
తండ్రి సుబ్బారావు
డోర్ నెం : 1 - 36, కొర్లపాడు గ్రామం,
బంటుమిల్లి మండలం, కృష్ణాజిల్లా
ఫోన్ నెం : 9399977390

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

బస్సు యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర- మైలవరం: దేశాన్ని కాపాడుకుందాం - రాష్ట్రాన్ని రక్షించుకుందాం అనే లక్ష్యంతో సీపీఐ రాష్ట్ర సమితి ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్న బస్సు యాత్ర ఆగస్టు 24న మన ఎన్టీఆర్ జిల్లాలోని ప్రవేశిస్తుందువల్ల జిల్లా వ్యాప్తంగా ఊరువాడ కదలి వచ్చి జయప్రదం చేయాలని జిల్లా సీపీఐ కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24వ తేదీ ఉదయం 10గంటలకు ఏలూరు జిల్లా నూజివీడు నుండి బయలుదేరి మనజిల్లా రెడ్డిగూడెం చేరుకుని అక్కడ జరిగే బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తదితర రాష్ట్ర నాయకుల ప్రసంగిస్తారని కోటేశ్వరరావు అన్నారు, మైలవరం నియోజకవర్గ ములోని శాయన్న పాలెం గ్రామంలో గతరాత్రి జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం పక్కా హిందుత్వ ఎజెండా తో పాలనచేస్తూ కుల, మత, భాష, ప్రాంత జాతుల తెగల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ లబ్ధి పొంది కేంద్రం మరో మారు అధికా రాన్ని చేజిక్కించుకుకోవాలని ఆయా రాష్ట్రంలో ని మారణ కాండను ప్రోత్సాహిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలపై మాట్లాడే హక్కు లేకుండా కార్మిక, కర్షక యువజన విద్యార్థి మహిళా ఉద్యోగుల సంఘాల ఉద్యమాలను నిర్బంధాలతో పీకనొక్కుతుందని ప్రజాస్వామ్య ను కేంద్రరాష్ట్రాలు సమాధి చేస్తున్నాయని అన్నారు, ఈ దుర్భర పరిస్థితుల్లో సీపీఐ బస్సు యాత్ర నిర్వహించడం ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించి దేశాన్ని , రాష్ట్రాన్ని కాపాడుకోవడం, రక్షించుకోవ దానికి సీపీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు, మధ్యాన్నం భోజనాల అనంతరం రెడ్డిగూడెం నుండి బయలుదేరి మైలవరం, జికొండూరు, ఇబ్రహీంపట్నం,విజయవాడ రూరల్ మండలాల గుండా విజయవాడ మహానగరానికి చేరుకుంటుందని అక్కడ రోడ్ షో అనంతరం భారి బహిరంగ సభ జరుగుతుందని కోటేశ్వరరావు అన్నారు, ఈ కార్యక్రమానికి సీపీఐ ప్రజా సంఘాల నాయకులు అడపా సుబ్బారావు, పిన్నిబోయిన చిన నర్సింహం, రాజబోయన చిన రాఘవులు, తిరుపతయ్య, ముత్యాలు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ, బహిరంగ సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందు సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సారధ్యంలో చేపట్టి రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడలోని దాసరి భవన్‌లో ఆయన శుక్రవారం సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆగస్టు 17న విశాఖపట్నం నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర సెప్టెంబరు 8వ తేదిన తిరుపతిలో బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. ఈ నెల 24వ తేదిన ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. భవానీపురం వద్ద నగరంలోకి ప్రవేశించే బస్సు యాత్రకు వేలాది మందితో స్వాగతం పలకటం జరుగుతుందన్నారు. ఆ సందర్భంగా స్కూటర్ ర్యాలీ ఉంటుందన్నారు. సాయంత్రం ధర్నా చౌక్ వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. ఈ బైక్ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 9 సంవత్సరాలుగా, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లుగా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వ లేదన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్‌కు శంఖుస్థాపనలు చేస్తున్నారని తప్ప పనులు చేయటం లేదన్నారు. రాజధానిగా అమరావతిని కొనసాగిస్తామని ఎన్నికల ముందు చెప్పిన సీఎం జగన్ తరువాత మాట మార్చారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామంటే సీఎం నోరుమెదపటం లేదన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరానికి కేంద్రం నిధులు ఇవ్వటం లేదన్నారు. నిర్వాసితులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించటం లేదని నిలదీశారు. యువతకు ప్రతి ఏదాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేశారని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను బస్సు యాత్ర ద్వారా ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సీపీఐ చేపట్టిన బస్సు యాత్ర పోస్టర్‌ను కోటేశ్వరరావు ఆవిష్కరించారు.

మత సామరస్యాన్ని పెంపొందించాలి: డీఆర్ఎం

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): జాతీయ సమైక్యత,మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రతి రైల్వే ఉద్యోగి ప్రతిజ్ఞ చేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ పాటిల్ తెలిపారు.మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని డివిజనల్ కార్యాలయంలో డిఆర్ఎం అన్ని శాఖల అధికారులు-సిబ్బందికి సద్భావన దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఏదాది ఆగష్టు 20న సద్భావనా దివస్‌గా పాటిస్తారని అయితే 2 రోజులు శెలవులు రావటంతో రైల్వేలో ముందుగానే సద్భావనా దివస్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ అన్ని మతాల ప్రాంతం-భాషల ప్రజల మధ్య జాతీయ సమైక్యత,మత సామరస్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. కులం, మతం లేదా జాతితో సంబంధం లేకుండా భావోద్వేగ ఏకత్వం కోసం పనిచేయడానికి, హింసకు దూరంగా ఉండటానికి, ప్రజల మధ్య సద్భావనను పెంపొందించడానికి సిబ్బంది సంకల్పం తీసుకొవాలన్నారు. హింసను ఆశ్రయించకుండా చర్చలు, రాజ్యాంగ మార్గాల ద్వారా అన్ని తేడాలను పరిష్కరించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరు శాంతి-శ్రేయస్సు యొక్క ఉమ్మడి లక్ష్యం కోసం పని చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎంలు ఎమ్.శ్రీకాంత్(ఆపరేషన్స్),డి శ్రీనివాసరావు(మౌలిక సదుపాయాలు),ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అనుముల్లంకలో జలజీవన్ మిషన్ బృందం పర్యటన

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని అనుముల్లంక గ్రామంలో శుక్రవారం జలజీవన్ మిషన్ కేంద్ర బృందం సందర్శించారు. కుళాయి నీటిని పరీక్షించి ఫ్లోరైడ్ ఉందని గుర్తించారు. సీపీఎం నాయకులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ ఊళ్లో కొత్త పంపు కనెక్షన్లు ఇవ్వలేదని, ఆర్వో ప్లాంటు మరమ్మతులు చేయించలేదన్నారు. 40 మంది కిడ్నీ రోగులు ఉన్నారని, తమ ఊరి దద్దర ఉన్న కట్టలేరు నుంచి పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందించాలని జలజవీన్ మిషన్ కేంద్రం బృందాన్ని ఆయన కోరారు.

రేషన్ బియ్యంతో ఆరోగ్యవంతమైన ఆహారం

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న నాణ్యమైన రేషన్ బియ్యంతో మహిళలు నోరురించే ఆరోగ్యవంతమైన 75 రకాల పిండి వంటకాలను తయారు చేయడం అభినందనీయమని పౌర సరఫరాల కమీషనర్ సిహెచ్ అరుణ్ కుమార్ అన్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం జిల్లా శిశు సంక్షేమ శాఖ గ్రామీణాభివృద్ధి సంస్థ రేషన్ దుకాణాల మహిళలు రేషన్ బియ్యంతో తయారు చేసిన వంటకాలను పౌరసరఫరాల శాఖ కమీషనర్ సిహెచ్ అరుణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్లు సందర్శించి వంటకాలను రుచిచూసి మహిళలను అభినందించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన రేషన్ బియ్యాన్ని వాహనాల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1 కోటి 46లక్షల మంది కార్డు దారులకు 2లక్ష 35వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని కార్డు దారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ బియ్యం ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కొంత మంది కార్డుదారులు రేషన్ బియ్యం పై ఉన్న అపోహతో వాటిని ఇతరులకు ఇవ్వడంతో కొంత పక్కదారి పడుతుందన్నారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వెంకటేశ్వర్లు జిల్లా సరఫరాల అధికారి మోహన్ బాబు, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.ఉమాదేవి, మార్క్ ఫెడ్ డియం నాగమల్లిక, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ ఎ. కృష్ణ చైతన్య, రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు. యం. వెంకట్రరావు, జిల్లా అధ్యక్షుడు యు, వెంకటేశ్వరావు, కార్యదర్శి పి. శివప్రసాద్, గ్యాస్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ గిరిజ శంర్ వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

హయత్ ప్లేస్ హోటల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలో గుణదల సెంటర్ సమీపంలో హయత్ ప్లేస్ హెూటల్‌ను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెూంశాఖమంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటకశాఖ మంత్రి ఆర్ కే రోజా, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, హెూటల్ హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్ వీరాస్వామి, ఉన్నతాధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అవినాష్ ఇంటికి సీఎం

విజయవాడలో హయత్ ప్లేస్ హెూటల్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం వైఎస్ జగన్‌ను గుణదలలోని తమ నివాసానికి రావాల్సిందిగా విజయవాడ ఈస్ట్ వైసీపీ సమన్వయకర్త దేవినేని అవినాష్ కోరడంతో ముఖ్యమంత్రి ఆయన నివాసానికి వెళ్ళారు. అవినాష్ కుటుంబ సభ్యులతో ముచ్చటించిన అనంతరం అక్కడి నుంచి బయల్దేరి తాడేపల్లి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ ఈస్ట్ నియోజకవర్గంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు సీఎంకు ఘన స్వాగతం పలికారు.

హెూమ్& కిచెన్ అప్లయెన్సెస్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: హెూమ్ అండ్ కిచెన్ అప్లయెన్సెస్ లో 25 సంవత్సరాల అనుభవం కల ఇమేజ్ మార్కెటింగ్ ఏజెన్సీ విజయవాడలో అతిపెద్ద షో రూమ్ ఏర్పాటు చేసింది. బందరు రోడ్డులోని మనోరమ హెూటల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ షో రూమ్ ను గేట్ వే హెూటల్ చైర్మన్ ఎం. రాజయ్య, క్రాంప్టన్ సంస్థ రీజనల్ మేనేజర్ వేదాంతం శ్రీధర్, ఫేబర్ కంపెనీ ప్రతినిధి రామ్ ప్రసాద్, ఇమేజ్ మార్కెటింగ్ ఏజెన్సీ నిర్వాహకులు శ్రీహరి ప్రారంభించారు. ఏపీలో అతిపెద్ద షో రూమ్‌ను ఏర్పాటు చేయడం ముదావహం అన్నారు. కిచెన్ అప్లయెన్సెస్ లో ఇమేజ్ సంస్థ 25 సంవత్సరాల అనుభవం ఉందని పేర్కొన్నారు. క్వాలిటీ ప్రాడక్ట్ ఇస్తూ వినియోగదారులకు మంచి షాపింగ్ అనుభవం ఇస్తుందని చెప్పారు.

బస్సు యాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: దేశాన్ని కాపాడండి, రాష్ట్రాన్ని రక్షించండి ఇందుకు సిపిఐ చేస్తున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూముకృష్ణయ్య పిలుపునిచ్చారు. విస్సన్న పేటలో భారత కమ్యూనిస్టు పార్టీ శుక్రవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. బస్సుయాత్ర ఈనెల 17న విశాఖలో ప్రారంభమైందని, 24న ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంకు ఈ యాత్ర చేరుకుంటుందని తెలిపారు. మండల కార్యదర్శి త్యాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె.నాగుల్‌మీరా, నాయకులు వేగి వెంకటేశ్వరరావు, మోతే శోభనాచలం, మోతే సుబ్బారావు, మేకల కుమారి, పితాని నాగేశ్వరరావు, వడిత్యా కేశవరావు, అంజమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ ఖాతాదారులకు మరింత సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇండిన్ బ్యాంక్ ఖాతాదారులకు మరింత సేవలు అందిచేందుకు ఇండియన్ బ్యాంక్ ముందుంటదని డీప్యూటి జోనల్ మేనేజర్ బిశ్వనాథ్ దాస్ అన్నారు. శుక్రవారం విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ ఇందాద్‌ఘర్ బిల్డింగ్‌లోని ఇండియన్ మెయిన్ బ్రాంచ్‌లో కస్టమర్ మీట్ నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ 117వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఖాతారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే రోజు కస్టమర్ల దినోత్సవాన్ని జరుపుంటుందని ఆయన తెలిపారు. కస్టమర్ల అంచనాలు, ఫీడ్ బ్యాక్ పై అంతర్దృష్టిని పొందడానికి, వారితో నేరుగా సమావేశం అవడానికి కస్టమర్ల మీట్ నిర్వహించడ జరుగుతోందన్నారు. ఈసమావేశంలో వినియోగదారుల నుంచి అందుతున్న సేవల పై, అభిప్రాయాలు, మెరుగుదల, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన సూచనలు స్వీకరించారు. బ్రాంచ్ మేనేజర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ మొబైల్ యాప్ ద్వారా పూర్తి సేవలు పొంద వచ్చున్నారు. బ్యాంక్‌కు రాకుండానే యాప్ ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. డిజిటల్ లోన్స్ (ఎమ్ఎస్ఎమ్ఈ) నెట్ బ్యాంకింగ్, డిజిటల్ లోన్స్ సౌకర్యం ఉందన్నారు. జీఎస్టీ దారులకు ఆన్‌సెక్యూర్ లోన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.25లక్షల వరకు లోన్ సౌకర్యం ఉందని తెలిపారు. హోమ్ లోన్, వెహికల్ లోన్‌లకు ప్రోసెసింగ్ ఫీజు లేకుండా రుణాలు అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల కస్టమర్లు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఆయాన్‌దే, లోన్ ఆఫీసర్ కే.భాగ్యలక్ష్మీ, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ మాజీ నేత జోజి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పేరం శ్రీనివాసరావు(జోజి) 54 ఆకస్మిక మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. జోజి కి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు. జోజి విద్యార్థి దశలో నాటి ఏఐఎస్ఎఫ్ నాయకుడు, నేటి నగర సిపిఐ కార్యదర్శి, జి. కోటేశ్వరరావు. సహచర్యంలో పాత బస్తీలోని సయ్యద్ అప్పలస్వామి కాలేజీలో విద్యార్థి నాయకుడిగా అనేక ఉద్యమాలలో చురుకైన పాత్ర వహించారు, ఏలూరు సి ఆర్ రెడ్డి కాలేజీలో ఎం కామ్ పూర్తి చేసిన అనంతరం స్టాఫ్ సెలక్షన్ ద్వారా అకౌంట్ జనరల్ ఆఫీసులో ఉద్యోగం సాధించారు, విద్యార్థి దశ నుండే వామపక్ష భావాలను ఉన్న జోజి తన ఉద్యోగం వీధి లో కూడా ఉద్యోగుల హక్కులకై నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. ముందుగా చిట్టినగర్ ఉప్పలపాటి రామచంద్ర రాజు వీధి లో ఉంచిన జోజి భౌతికయంపై సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు, పార్టీ నాయకులు పంచదార్ల దుర్గంబ,డివి రమణబాబు, ఆర్. యాకోబు, కరోతి. వెంకటేశ్వరావు, ఎస్కే ఇక్బాల్, ఎండి అహ్మాద్ షరీఫ్, ప్రజానాట్యమండలి నగర అధ్యక్షుడు ఎస్ కే నజీర్, మహిళా సమైక్య నాయకులు దుర్గసి రమణమ్మ, అర్, విశ్రాంతమ్మ, అనసూయ, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, స్నేహితులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

గోసంరక్షణకు రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: శ్రీ అమ్మవారి గోశాలలోని గోసంరక్షణ నిమిత్తం పెనుగంచిప్రోలు మండలం ముళ్ళపాడు గ్రామ వాస్తవ్యులు ఉమ్మినేని నరసింహా రావు, నాగమణి దంపతుల పేరుపై వారి కుమారుడు ఉమ్మినేని పుల్లారావు రూ.50 వేలు ఆలయ కార్యనిర్వహణాధికారి కే రమేష్‌నాయుడుకు శుక్రవారం అందజేశారు. ఆయనకు అమ్మవారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, గొల్లపూడి నివాసితుడు యండి. ఇస్మాయిల్. తండ్రి. యండి. ఇబ్రహీం (లేటు) గారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా... ఈ దిగువ షెడ్యూలు ఆస్తి కొనుగోలు చేసినారు. సదరు ఆస్తి తాలూకు ఇబ్రహీంపట్నం సబ్ రిజిష్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం నెం.4683/2011 పుటలలో గల డాక్యుమెంట్ నెం.3264/2014 మరియు లింకు డాక్యుమెంట్ ఒరిజనల్ నెం.4683/2011 మరియు 3514/2010 నెంబర్లు గల ఒరిజనల్ డాక్యుమెంట్లు, ఆధార్‌కార్డు జిరాక్సు కాపీలు మరియు కొన్ని కాగితాలు తీసుకుని 13-08-2023 తేదీన తన ఇంటి వద్ద నుండి టూ టౌన్ వెళ్ళుచుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగి బందరు రోడ్డులో ప్రవేశిస్తూ ఉండగా తన దగ్గర కాగితాల ఫైల్ చూసుకొనగా తన యొక్క బండికి ఫైల్ సంచి కనబడలేదు. మార్గమధ్యలో పడి వుండవచ్చు అని వెతకగా కనబడలేదు. సదరు పైన పేర్కొన్న డాక్యుమెంటు నెంబర్లు గల ఒరిజనల్ డాక్యుమెంట్ మరియు ఇతర కాగితములు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు. పైన తెలిపిన ఒరిజనల్ డాక్యుమెంట్ నెంబరు 4683/2011, 3514/2010, 541/4ఇ బుక్ నెంబరు 1 ఎస్.ఆర్.ఓ నెం.616 గొల్లపూడి. విజయవాడ సదరు డాక్యుమెంట్‌తో ఎవరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన యెడల నా క్లయింటును గానీ, సదరు ఆస్తిని గానీ బైండు చేయజాలవు మరియు నా క్లయింటు తీసుకొనే సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు అని యావన్మందికి తెలియజేయడమైనది. షెడ్యూలు: కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, సబ్ రిజిష్ట్రార్ వారి యిలాకా, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన టీ సర్వే నెంబరు 541/4ఇ, పాత డోర్.నెం. 11-36, కొత్త డోర్ నెం.11-128, చ.గ.42.77లు లేక చ.మీ.35.76లు హద్దులు: తూర్పు: పంచాయతీ బజారు అ.19.3లు, దక్షిణం: దొబ్బల గోపాలం వగైరాల వారి ఆస్తి అ.20.3లు, పడమర: దొబ్బల నాగయ్య గారి ఆస్తి, అ.19.3లు, ఉత్తరం: దొబ్బల నాగయ్య గారి ఆస్తి, అ.19.9లు.

షేక్ సర్దార్ బాషా, అడ్వకేట్,
విజయవాడ. సెల్: 9885154506

In The Court Of the Prinicipal Junior Civil Judge at Vijayawada
O.S.No :1000/2022

Between:
Vemaraju Madhusudhana Rao, S/o. Bhaskara Rao, Hindu, Aged about 52 years, R/o. D.No: 23-13-23C, Tadanki Vari Street, Stayanarayanapuram, Vijayawada - **Plaintiff**

And

Veluri Venkata Rama sarma S/o. Vinayaka Rao, Hindu, aged abourt 55 years, R/o. Flot No: 7, Dwarakanath Apartments, Srinagar Colony, 3rd Line, Stayanarayanapuram, Vijayawada - **Defendent**

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక త్రిప్పి పంపుచున్నారు. కావున శ్రీకోర్టు వారు మీ హాజరు నిమిత్తము **ది.22- 08-2023 ఉదయం 10.30గం॥లకు** వాయిదా అయి ఉన్నది. ఆ రోజున మీరు గానీ మీ తరపున మీ ప్లీడరుగారు గానీ హాజరై ఆక్షేపణలు తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

వాయిదా తేది : 22-08-2023

Nayani Venkata Satyanarayana
B.Com.,LLB.,
Advocate
D.no: 29-5-15, Cherukupallivari Street, Governerpet, Vijayawada -2.
Cell : 9848142937

ఒరిజినల్ సేల్ డీడ్ పోయినది.

సత్యనారాయణపురం, బ్రహ్మయ్య పంతులు వీధి, డోరు నెం. 23-24-62, విజయవాడ నివాసి 6.7.2023 వ తేదీన ఒరిజినల్ పొలం దస్తావేజులను జిరాక్స్ నిమిత్తం BRTS రోడ్‌మీదుగా వెళ్ళుతుండగా సేల్ డిడ్ ఒరిజినల్ నెం. 550/2004 దస్తావేజులు పోయినవి. కావున సదరు ఒరిజినల్ సేల్ డీడ్ ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్సు లో అందచేయగలరు.

బొగ్గరపు వెంకటనారాయణ
డోరు నెం.23-24-62, సత్యనారాయణ పురం. బ్రహ్మయ్య పంతులు వీధి. విజయవాడ-520 011.
సెల్ : 9969224413

CHANGE OF NAME

I, **NUTHULAPATI ANNAPURNAMMA** (OLD NAME), **W/o. NUTHULAPATI VENKATESWARA RAO,** R/o. D.No. 6-10, Devinenivari Street, Gollapudi Vijayawada Rural-521225, NTR District. I Changed my name to **NUTHULAPATI ARUNA DEVI.** Henceforth, I will be Known as **NUTHULAPATI ARUNA DEVI.**

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పోలింగ్ బూత్‌ల పరిశీలన

విశాలాంధ్ర-కంచికచర్ల: నంది గామ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ రవీంద్రరావు శుక్రవారం కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామంలో జరుగుతున్న హౌస్ టూ హౌస్ సర్వేలో భాగంగా పోలింగ్ స్టేషన్ నెం 197, 204లో సర్వే పరిశీలించారు. బీఎల్‌ఓలకు సర్వేను సకాలంలో పూర్తిచేయవలసినదిగా, ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు. కంచికచర్ల తహసీల్దార్, ఏఈఆర్ఓ, సిబ్బంది, బీఎల్వోలు పాల్గొన్నారు.

నెమలిలో 12 వసతి గదుల ప్రారంభం

విశాలాంధ్ర-గంపలగూడెం: మండలంలోని నెమలి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో మొదటి శ్రావణ శుక్రవారంను ఘనంగా నిర్వహించారు. శ్రీ వేణు గోపాల స్వామికి ఫలాలంకరణ, అమ్మవార్లకు శాకాంబరి అలంకరణను ప్రధాన అర్చకులు తిరునగరి గోపాల చార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం, భక్తుల విరాళాలతో నిర్మించిన 12 వసతి గదులను శుక్రవారం ప్రారంభించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఈఓ డి. శ్రీరామ వరప్రసాద్ ,దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కావూరి శశిరేఖ, దేవస్థానం కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేతవీరునిపాడులో మంచినీటి ఇక్కట్లు

విశాలాంధ్ర-నందిగామ: నంది గామ మండలం కేతవీరునిపాడు గ్రామానికి మంచినీరు సరఫరా అవుతున్న పైపులైను మరమ్మతులు గురవడంతో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఐదు నెలలగా మంచినీరు సరఫరా అయ్యే పైపులైను మరమ్మతులు పనులు అధికారులు చర్యలు చేపట్టడం లేదని పలు కాలనీలవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఎస్సీ కాలనీలో అడపా దడపా చిన్నపాటి ధారతో వస్తున్న మంచినీటి కుళాయి వద్ద తాగునీటి కోసం ఎదురు చూస్తూ, ఇరుగుపొరుగువారి మధ్య కొద్దిపాటి వివాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి తాగునీటి సమస్య లేకుండా పైపులైను మరమ్మతులు చేసి మంచినీటి ఎద్దడిని నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నందిగామ: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అంటూ ఈనెల 17న సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర 24న విజయవాడ రానున్న సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో గల సివిల్ సప్లై కార్మికులను ప్రచారంలో భాగంగా వారిని కలిశారు. పట్టణ సీపీఐ కార్యదర్శి వేముల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం రైతు సంక్షేమం నాణ్యమైన విద్య ఉద్యోగాలు అవినీతి రహిత పాలన కోసం ప్రజలు చైతన్యవంతులు కావాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచాలని రైతన్న గిట్టుబాటు ధర కల్పించాలని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి పార్టీలు ప్రజా సమస్యలను విస్మరించాయి అన్నారు ప్రజలకు ప్రయోజనకరంగా ఉంచే నూతన ప్రత్యామ్నాయలను చూడాలని ఆ దిశగా భారత కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందన్నారు. మండల కార్యదర్శి మన్నే హనుమంత రావు(అంజి) ఆదాము, శ్రీను,భిక్షాలు, మృత్యుంజయరావు, వీరబాబు, పేతురు ఏసోబు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన పరిటాల సర్పంచ్

విశాలాంధ్ర-కంచికచర్ల: విజయవాడ పట్టణంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కంచికచర్ల మండలం పరిటాల గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ణ, వైసీపీ నాయకులు యద్దనపూడి విజయరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవటం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రాజ్‌భవన్‌లో పరిటాల పంచాయతీ తరపున విందుకు ఆహ్వానించడంతో పాల్గొనట్టు తెలిపారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని ఆమె వివరించారు.

రైల్వే ఉద్యోగిపై ఎమ్మెల్సీ అనుచరుల దాడి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మన నాయకుడికి ఎమ్మెల్సీ పదవి వచ్చింది.. పార్టీ చేసుకుందాం రండి.. అని పిలిచి ఓ రైల్వే ఉద్యోగిని చావబాదిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన వివరాలు... ఇటీవల అధికార పార్టీకి చెందిన ఒక గిరిజన నేతకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి వచ్చింది. ఈ నేపథ్యంలో కొన్ని గిరిజన సంఘాల నాయకులు సంతోషంగా పార్టీ చేసుకునేందుకు ఈ నెల 13వ తేదీ రాత్రి విజయవాడ పటమట లోని ఓ ప్రైవేట్ గెస్ట్ హౌస్ కు చేరారు. తాడేపల్లి కి చెందిన గిరిజన నాయకుడు, రౌడీ షీటర్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ సమావేశానికి రైల్వే ఉద్యోగి రామస్వామిని కూడా ఆహ్వానించారు. అందరూ సరదాగా మాట్లాడుతూ ఉండగా, పథకం ప్రకారం రామస్వామిపై తాడేపల్లికి చెందిన గిరిజన నేతగా చెప్పుకుంటున్న రౌడీషీటర్ గొడవ పెట్టుకుని దాడికి దిగినట్లు తెలిసింది. అదే సమయంలో అక్కడ ఉన్న మరో నలుగురు కూడా రామస్వామిపై దాడి చేయడంతో ఆయనకు తీవ్రగాయలయ్యాయి. ఆయన్ను సింగ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రి సిబ్బంది సమాచారం మేరకు నున్న పోలీసులు వచ్చి మెడికో లీగల్ కేసుగా బాధితుడి నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఈ ఘటన జరిగింది పటమట పోలీస్ స్టేషన్ కావడంతో కేసుకు అక్కడికి బదిలీ చేశారు. అయితే ఈ విషయంపై తమ వద్దకు ఎటువంటి ఫిర్యాదు రాలేదని పటమట సీఐ తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ అనుచరులు దాడి చేసినందువల్ల కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

యువగళం ఫ్లెక్సీలు తొలగించడం దారుణం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఫ్లెక్సీలను అధికారులు తొలగించడం దారుణమని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. ఏ అధికారికి ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వస్తుందని తెలిపారు. దమ్ముంటే ఏ ఒక్క వైసీపీ నాయకుడు వచ్చి ఫ్లెక్సీల పై చేయి వేయండి మీ సంగతి చూస్తామన్నారు. విజయవాడలో టీడీపీ బ్యానర్ కనపడకూడదనే ఆలోచన వైసిపికి ఉందని పేర్కొన్నారు. లోకేష్ వెళ్లే వరకు పెట్రోలింగ్ చేస్తూ ఫ్లెక్సీలను కాపాడుకుంటామన్నారు. సహనాన్ని పరీక్షయించవద్దన్నారు. ఏ అధికారి అయినా లోకేష్ వెళ్లే వరకు ఫ్లెక్సీ జోలుకు వస్తే చూస్తూ ఓరుకునే ప్రసక్తే లేదన్నారు.